# పెద్దల సబ్బాతుబడి పాఠములు

# పరలోకము మరియు భూమి ఐక్యపర్చబడెను

# ఫిలిప్పీయులకు మరియు కొలొస్సయులకు వ్రాసిన పత్రికలలో యేసును గూర్చి నేర్చుకొనుడి

## మొదటి త్రైమాసం-2026



**జనవరి, ఫిబ్రవరి, మార్చి -2026**


గ్రంథకర్త

**క్లింటన్ వాహ్ లెన్**

అనువాదం

**చింతా ప్రకాష్**

**11వ పాఠం** **మార్చి 7-13**

# యేసుతో జీవించుట

**సబ్బాతు మధ్యాహ్నము** **మార్చి 7**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : కొలొస్స 3:1-4; 3:5,6; 3:6-11; కొలస్సి 3:12-14.**

**కంఠతవచనం : "వీటన్నిటిపైన పరిపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించుకొనుడి" (కొలొస్సయులకు 3:14)**

"పరలోకమునకు చెందిన విషయాల కొరకు ఎక్కువగా ఆశపడకు" అనే సామెత మీకు తెలుసా! ఒకవేళ మీకు తెలిసియుంటే ఈ భూమి మీద మీరు ఎవరికీ ఉపయోగపడరని తెలుసా? నిజముగానే ఈ సామెతలో కొంత సత్యమున్నది. అయితే చాలా ప్రాముఖ్యమైన ఒక భావమును గూర్చి పౌలు కొలొస్స 3లో బోధిస్తున్నాడు. ఈ జీవితము నుండి ఏదైన విషయాన్ని మనము కోరుకొనుచున్నట్లయితే ప్రభువైన దేవునికి ఏవిధముగా కూడా ఉపయోగపడం.

నిజ జీవితములో ప్రతి దినము ఉపయోగపడేలా పౌలు మనకు ప్రాముఖ్యమైన విధానములను బోధిస్తున్నాడు. ఈ నియమములు పరలోకము నుండి వచ్చుచున్నవి. యేసుతో పాటు తిరిగి లేచిన మనుష్యులు మాత్రమే ఆ నియమాలను అర్ధము చేసుకొనగలరు. (కొలొస్స 3:1) పౌలు యొక్క సలహా మనందరి బాంధవ్యములను కేవలం సంఘాలలోనే కాకుండా ఇతరత్రా మెరుగుపరచును.

యేసు ఈలాగు సెలవిచ్చెను. "నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులైయుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారి కొరకు ప్రార్ధన చేయుడి. ఆయన చెడ్డ వారి మీదను, మంచి వారి మీదను తన సూర్యుని ఉదయింపజేసి నీతిమంతుల మీదను అనీతిమంతులు మీదను వర్షము కురిపించుచున్నాడు" (మత్తయి 5:44,45).

మన శత్రువులను మనము ప్రేమించవలెనా? అది చేయుట అంత కష్టమైన విషయమా? అవును మానవులమైన మనకు మన శత్రువులను ప్రేమించుట కష్టమే. దేవుని కొరకు జీవించుటకుముందు మనస్వార్ధమును చంపుకొనవలెను. అందుచేత మనము ఇప్పుడు ఆలోచించుకొనుచున్న దానికంటె ఎక్కువగా పరలోకమును గూర్చి ఆలోచించవలెను. అప్పుడు ఈ భూమిమీద మన మంచి చేయుటకు మన పరలోకపు

తండ్రి మనలను ఉపయోగించుకొనును.

ఈ వారం మనము "యేసుతో జీవించుట ద్వారా ఇపుడు మరియు భవిష్యత్తులో ఏవిధముగా మేలు జరుగుతుందనే విషయాన్ని నేర్చుకొనబోవుచున్నాము".

– మార్చి 14, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును చదువుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **మార్చి 8**

## పరలోకమునకు చెందిన విషయాలను కోరుకోవాలి (కొలొస్స 3:1-4)

**క్రైస్తవులుగా మనము ఏమి కలిగియుండాలని పౌలు కోరుచున్నాడు. ఈ విషయాలను మనము చేయుట ద్వారా పరలోకమునకు చెందిన విషయాలను పొందుకొనునట్లు ఏవిధముగా మనకు సహాయపడును? పౌలు ఏమి చేయుచున్నాడో మనకు ఎందుకు చెప్పుచున్నాడని మీరు భావిస్తున్నారా? జవాబు కొరకు కొలొస్స 3:1-4 చదువుడి.**

కొలొస్స 3లో పరలోకమందున్న విషయములను గూర్చి పౌలు మాట్లాడుచున్నాడు. "ఆధ్యాత్మిక మరణములో నుండి దేవుడు మిమ్ములను క్రీస్తుతో కూడా ఒక నూతన జీవములోనికి లేవనెత్తెను. అందుచేత మీరు పరలోకసంబంధమైన విషయాలను ఎక్కువగా కోరుకొనవలెను. ఇప్పుడు క్రీస్తు పరలోకమునందే ఉన్నాడు. ఆయన అక్కడ దేవుని కుడి పార్శ్వమున కూర్చుండియున్నాడు. మీరు పరలోకమందున్న మంచి విషయాలను గురించి ఆలోచించుడి. కేవలం ఈ భూమి మీదున్న విషయాలను గూర్చి మాత్రమే ఆలోచించుట మీకు తగదు. మీ పాత స్వభావము మరణించినదని జ్ఞాపకముంచుకొనుడి. క్రీస్తుతో కూడ మీ నూతన జీవమును దేవుడు క్షేమముగా కాపాడుచున్నాడు. మీరు క్రీస్తుకు చెందినవారు కాబట్టి మీకు ఆ నూతన జీవముంది. ఒక దినమున క్రీస్తు తనను తాను చాలా స్పష్టముగా ప్రతి ఒక్కరికి చూపించుకొననైయున్నాడు. అప్పుడు మీరు ఆయనతో ఉన్నట్లు ప్రతి ఒక్కరు చూచెదరు. ఆయన వలెనె మీరు కూడా ప్రకాశించుచున్న వారి వలె దేవునితో కలిసి యుండుట అందరు చూచెదరు" (కొలొస్స 3:1-4).

మన క్రైస్తవ జీవితములో అనేక విషయాలను వివరించలేము. యేసునందు క్రైస్తవులు నిజముగా ఎట్లు "మరణిస్తారు" మరియు ఒక నూతన జీవములోనికి ఎట్లు "లేపబడతారు?" క్రైస్తవులైనటువంటి వారికి ఒక నిజమైన జీవము మరియు మరణము అనుభవము లేకుండా వారు పూర్వము ఎట్లున్నారో ఇప్పుడును ఆవిధముగానే ఉంటూ కూడా, ఏవిధముగా ఈ మార్పు వారిలో సంభవిస్తుంది? అనేకమైన బైబిలు సత్యములను లేక ఆధ్యాత్మిక అనుభవములను అర్ధము చేసుకొనుటకు పరిశుద్ధాత్మ సహాయము లేనియెడల మనకు చాలా కష్టమైన విషయముగా ఉంటుంది. ఒక నూతన హృదయమును గూర్చి దేవుడు చేసిన

వాగ్దానమును మనము అంగీకరించినట్లయితే, యేసుతో లేవడమంటే ఏమిటో గ్రహించగలము. ఒక క్రైస్తవ కీర్తన ఈవిధముగా చెప్పుచున్నది. "ఆయన (యేసు) జీవించుచున్నాడని నీకు ఏవిధంగా తెలుసు అని నీవు నన్ను అడుగుచున్నావా? ఆయన నా హృదయములోనే జీవించుచున్నాడు గనుక నాకు తెలుసు".

కొలొస్స 3:1-4లో పౌలు క్రైస్తవులకు ఆజ్ఞలను ఒక ముఖ్యమైన కారణమును బట్టి అనుగ్రహించుచున్నాడు. మన ఆధ్యాత్మిక జీవితాలు అనుదినము నూతన పరచబడాలని ఆయనకు తెలుసు. (2కొరింథి 4:16 చదువుడి) మనము తిరిగి పాపము చేసి తప్పిపోవచ్చును. ఈ జీవితములో మనము ఎన్నడూ కూడా పాపమునుండి క్షేమముగా లేము.

అందుచేత "పరలోకములో ఉన్నదానిని బట్టి జీవించుట కొరకు మనము అనుదినము ఎన్నిక చేసుకొనవలసియున్నాము" (కొలొస్స 3:1) "మీ నూతన జీవితమును క్రీస్తుతో కూడా దేవుడు క్షేమముగా కాపాడుచున్నాడు" (కొలొస్స 3:3) మన హృదయములలో దేవుని యొక్క ప్రేమ జీవించుచున్నది గనుక మనము క్రైస్తవులమని ప్రజలు మనలను చూచి తెలుసుకుంటారు.

**మీరు దేనిని గూర్చి ఎక్కువగా ఆలోచిస్తున్నారు? పరలోకమును గూర్చి లేక ఈ భూమి మీద మనము జీవించుచున్న జీవితమును గూర్చా? ఒకవేళ మీరు ఈ జీవితమును గూర్చే అని జవాబిచ్చినచో దానిని ఏవిధంగా మార్చుకొనగలరు?**

**సోమవారం** **మార్చి 9**

## నీ జీవితములో ఉన్న సమస్త దుర్మార్గమును తీసివేయుము (కొలొస్స3:5,6)

**కొలొస్స 3:5,6 మరియు రోమా 6:1-7 కూడా చదువుడి. మన స్వార్ధమునకు మరియు పాపమునకు ఏవిధముగా మరణించవలెను? మన జీవితములో ఉన్న దుర్మార్గపు విషయములను మనకు అవసరము లేదని ఏవిధముగా వాటిని వివరించగలము? పరలోకమందున్న వాటి కొరకు ఏవిధంగా జీవించగలము (కొలొస్స 3:1).**

మొదటగా మనము యేసుతో కలిసి ఒక ఆధ్యాత్మిక మరణమును పొందవలెను. అటు తరువాత ఈ జీవితము కోరుకొనుచున్నటువంటి దుర్మార్గపు విషయాలను మనము ఆపివేయాలి. క్షేమకరము కాని అనేక విషయాలను మన దేహాలు, మనస్సులు కోరుకొనుచు ఉంటాయి. అందుచేత ఆ పాపములకు మనము మరణించవలసియున్నది. మన జీవితాలలో నుండి సమస్త దుర్నీతిని తొలగించవలెను.

ఈ ఆజ్ఞను గూర్చి ముందుగా రెండు విషయాలను గ్రహించవలసియున్నాము. మొదటగా కొలొస్సయులకు 3:1లో చూపించినట్లు మనము యేసు నందు జీవించాలి. ఆయనలో మనము ఒక నూతన జీవితము జీవించాలి. రెండవదిగా మనము ప్రభువునందు జీవిస్తున్నాము గనుక కొలొస్సయు 3:5లో ఉన్న ఆజ్ఞ సంభవించుచున్నది. యేసు యొక్క

ఆధ్యాత్మిక జీవము కలిగియున్నాము గనుక పాపమును మన జీవితాల నుండి తీసివేసుకొనగలుగుదుము. మన జీవితాల నుండి మనస్సులలో నుండి పాపమును, దుర్మార్గమును తీసివేసుకొనుటకు ఆయన మనకు శక్తిని అనుగ్రహించును. ఈ విషయమును గూర్చే దేవుని యొక్క కోపము రాబోవుచున్నది (కొలొస్స3:6).

బైబిలు కూడా అవే మాటలను ఉపయోగించుచున్నది. రోమా 1:18లో దేవుని యొక్క కోపము అని వాడబడెను. దేవుని యొక్క కోపము పరలోకమునుండి బయలుపరచబడుచున్నది. అందుచేత "ఈ హేతువు చేత వారు హృదయముల దురాశల అనుసరించి, తమ శరీరములను పరస్పరము అవమానపరచుకొనునట్లు దేవుడు వారిని అపవిత్రతకు అప్పగించెను (రోమా 1:24). ఈ పాపములను బట్టి "ఆ ప్రత్యేక దినమందు వారి తండ్రియైన దేవుని మరియు కుమారుడైన యేసుని కోపము వచ్చును (ప్రకటన 6:17) పాపపు కార్యములను మరియు దుర్మార్గపు కార్యములను చేయు వారిని దేవుడు తప్పనిసరిగా శిక్షించును (కొలొస్స 3:6) రోమా 1:18లో పౌలు మాట్లాడుతూ ప్రజలు చేయు దుర్మార్గపు కార్యములు మరియు చెడు కార్యములను గూర్చి చెప్పెను (రోమా 1:18) "ఈ హేతువుచేత వారు తమ హృదయముల దురాశలను అనుసరించి తమ శరీరములను పరస్పరము అవమానపరచుకొనునట్లు దేవుడు వారిని అపవిత్రతకు అప్పగించెను" (రోమా 1:24).

**వారి దేహములతో ఎటువంటి చెడ్డ కార్యములను చేసితిరి? "అందువలన దేవుడు స్వాభావికమైన ధర్మమును విడిచి స్వాభావిక విరుద్ధమైన ధర్మమును అనుసరించిరి. అటువలె పురుషులు కూడా స్త్రీ యొక్క స్వాభావికమైన ధర్మమును విడిచి, పురుషులతో పురుషులు అవాచ్యమైనది చేయుచు తమ తప్పిదమునకు తగిన ఫలమును పొందుచూ ఒకరియెడల ఒకరు కామతప్తులైరి" (రోమా 1:26,27) ఎవరైతే వారిని సృజించెనో ఆ దేవుని వారు తిరస్కరించుటవలన అటువంటి హేయమైన కార్యములను చేయుటకు పూనుకొనిరి.**

**మంగళవారం** **మార్చి 10**

## యేసును గూర్చిన నిజమైన జ్ఞానము (కొలొస్స 3:6-11)

**కొలొస్సయులు 3:6-11 చదువుడి. ఈ వాక్యాలలోని పౌలు యొక్క వర్తమానము ఏమిటి?**

కొలొస్సయు 3:8 మరణము నుండి జీవములోనికి అనే ఒక పెద్ద మార్పును గురించి మాట్లాడుచున్నది. "కాబట్టి మీ జీవితములో ఉన్న సమస్త దుర్నీతిని తీసివేయుము" (కొలొస్స 3:5) "ఇప్పుడైతే మీరు కోపము ఆగ్రహము దుష్టత్వము, దూషణ, మీ నోట బూతులు అను వీటిని విసర్జించుడి' (కొలొస్స 3:8).

"కోపము" అన్ని సందర్భములలో చెడు కాకపోవచ్చును. పాపము యెడల దేవునికి కోపము వచ్చును. అదేవిధముగా యేసు కూడా పాపము యెడల కోపము ప్రదర్శించెను. (రోమా 3:5; ప్రకటన 6:16) దేవుని యొక్క కోపము పరిశుద్ధమైనది. మనము మానవులము కాబట్టి కోపపడకుడి అని బైబిలు మనలను హెచ్చరించుచున్నది. "కోపపడుడి గాని పాపము చేయకుడి. సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు" (ఎఫెసి 4:26) అందువలననే యాకోబు ఈ విధముగా చెప్పెను. "నా ప్రియ సహోదరులారా, మీరీ సంగతి ఎరుగుదురు గనుక ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు, నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునైయుండవలెను. ఎందుకనగా నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు" (యాకోబు 1:19,20) "మనము మన పాతజీవితమును విడిచి పెట్టితిమి" (కొలొస్స 3:9) అందుచేత మనము ఒకరి మీద ఒకరము అబద్దము లాడకూడదు (లేవీకాండము 19:11,18) చదువుడి.

**పౌలు మన పాపపు పాత జీవితమును గురించి లేక మన స్వార్ధపూరితమైన జీవితమును గురించి మాట్లాడుచున్నాడు. దాని అర్ధమేమిటి? అది నూతన జీవితములో ఏవిధంగా పోల్చదగును? జవాబు కొరకు రోమా 6:6; ఎఫెసి 4:22,24.**

మన స్వార్ధమును మరణించినపుడు, దేవుడు మనకు ఒక నూతన జీవితమును అనుగ్రహించును. మన హృదయముల మీద ఆయన తన ధర్మశాస్త్రమును వ్రాయును. అదే విషయాన్ని ఈ విధముగా కూడా చెప్పవచ్చును. మన హృదయములలో ఆయన ధర్మశాస్త్రమునకు బదులుగా దేవుని ప్రేమను మన హృదయములలో పెట్టును (2కొరింథి 3:4-18). దేవునికి విధేయులమై జీవించుటకు మనకు ఆయన బలమును అనుగ్రహించును.

మనము యేసుకు చెందిన వారమైనప్పుడు ఆయన మన జీవితములను నూతన పరచును అని గ్రహించుటకు ఈ చిహ్నములు మనకు సహాయపడును (2కొరింథి 5:17). "ఏలయనగా ప్రాచీన స్వభావమును దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగునిమిత్తము దానిని సృష్టించిన వాని పోలిక చొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనియున్నారు" (కొలొస్స 3:9,10) దేవుడెవరైయున్నాడు అనే విషయమును యేసు క్రీస్తు పరిపూర్ణముగా చూపించును (కొలొస్స 1:15) యేసును గూర్చి మనకు బైబిలు బోధిస్తుంది. యేసును ఎరిగినపుడు ఆయనవలె మార్పు చెందునట్లు ఆయన మార్చి వేయును. (2కొరింథి 3:18) అపుడు పరిపూర్ణ సౌందర్యమును ప్రేమను చూపగలము (2కొరింథి 3:18) యేసుకు చెందినవారమైనా, ధనవంతులైనా పేదలైనా యూదులైనా కాకున్నా దేఉవని దృష్టిలో ఏ బేధ ముండదు. అందరము దేవుని రాజ్యములో సభ్యులముగా మారిపోదుము (కొలొస్స 3:11).

బుధవారం మార్చి 11

## యేసునందు ఒక నూతన జీవితము (కొలొస్స 3:12-14)

**దేవుని యొక్క ప్రజలు ఏవిధంగా జీవిస్తారు? జవాబు కొరకు కొలొస్స 3:12-14 చదువుడి.**

పాతనిబంధన కాలములో ఇశ్రాయేలీయులను ఒక ప్రత్యేక జనాంగముగా దేవుడు ఎన్నుకొనెను. దేవుడు ఎవరైయున్నాడో అనే విషయాన్ని ప్రజలకు ఇశ్రాయేలు జనాంగము చూపించాలని దేవుడు కోరెను. అదే రీతిగా యేసు క్రైస్తవులను "ఆయన ప్రత్యేకమైన సొంత జనాంగముగా ఎంపిక చేసుకొనెను (కొలొస్స 3:12). వారు ఒక నూతన జీవితమును జీవించాలని ఆహ్వానించెను. అయితే ప్రతి క్రైస్తవుడు ఈ ఆహ్వానమును అంగీకరించలేదు. యేసు ఈ విధముగా చెప్పెను "కాగా పిలువబడిన వారు అనేకులు, ఏర్పరచబడిన వారు కొందరే అని చెప్పెను" (మత్తయి 22:14; మత్తయి 24:22,24,31తో పోల్చి చూడుడి). యేసు ఏవిధముగానైతే ప్రత్యేక జనాంగమును ఎంచుకొనెనో పౌలు కూడా అదే పద్ధతిలో దేవుడు ఎన్నిక చేసుకొనిన ప్రజలను గూర్చి మాట్లాడుచున్నాడు. (రోమా 8:33; 2తిమోతి 2:10) దేవుడు తన ప్రజలను ప్రేమిస్తాడు. వారిని పరిశుద్ధ పరచును (ద్వితియో 7:6-8) దేవుడు ఆయన కొరకు పనిచేయమని ఆయన ప్రజలకు ప్రత్యేకమైన పనిని అప్పగించెను. పేతురు ఈ విధముగా చెప్పెను. "అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము. ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు" (1పేతురు 2:9). ఇప్పుడు మనము ఏవిధముగా జీవిస్తున్నామో దానితోనే ఆ పనిని చేయుదుము.

మనము దేవుని పనిలో ఏమి చేయవలెనో పౌలు ఒక జాబితాను సిద్ధము చేసెను "కాగా దేవుని చేత ఏర్పరచబడినవారును, పరిశుద్ధులును ప్రియులైన వారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి. ఎవడైనను తనకు హాని చేసెనని యొకడనుకొనిన యెడల, ఒకనినొకడు సహించుచు, ఒకనినొకడు క్షమించుడి. వీటన్నిటిపైన పరిపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించుకొనుడి" (కొలొస్స 3:12,14) యేసుతో మన హృదయములు జత చేయబడినప్పుడు మాత్రమే ఆ పనులను చేయగలుగుదుము. యేసు మనకు ఏవిషయాలను చేసియున్నాడో ఆ పనులను చేయమని పౌలు అడుగుచున్నాడు. మనము ఒకరినొకరము క్షమించుకొని ప్రేమించుకొనవలెను. మన యెడల దేవుడు చూపిన ప్రేమను బట్టి ఇతరులను నిజముగా ప్రేమించగలుగుటకు దేవుని ప్రేమ మనకు బలమును అనుగ్రహించును (1వ యోహాను 4:11,12).

**పౌలు ఈవిధముగా చెప్పుచున్నాడు "మనము జీవించవలసిన విధానములో గనుక జీవించినట్లయితే ఇతరులకు దీవెనలను అందించగలము. సంతోషముగా ఉంటాము. దేవుని ప్రేమను ఇతరులకు రుచి చూపితే అనేకులు ప్రేమ, గౌరవం మనకు చూపిస్తారు. దేవుడు తన ప్రేమతో, క్షమాపణతో నింపును" (మత్తయి 5:7; 6:14) ఇతరులకు దేవుని ప్రేమను చూపిస్తే ఆయనను స్తుతించి, ఘనపరుస్తున్నామని అర్ధము. అట్లా మాదిరి జీవితాన్ని చూచి ఇతర ప్రజలు యేసును వెంబడించుటకు ఎన్నుకొందురు. అన్నిటికన్నా మించి, ప్రేమగల క్రైస్తవుడు దేవుని ప్రేమ చూపితే అది యదార్ధమైనదని అర్ధము. "స్వార్ధములేని జీవితము చాలా శక్తివంతముగా ఉండును" –ఎలెన్ జి వైట్, స్వస్థతా పరిచర్య, పుట 470.**

గురువారం మార్చి 12

## నూతన జీవితమును జీవించుట (కొలొస్స 3:16,17)

క్రైస్తవ సంఘములో సమాధానము కలిగి యుండుటకు సభ్యులందరు కలిసి పని చేయవలెనని పౌలు కోరుచున్నాడు. (కొలొస్స 3) మనము ఇప్పటికే దేవుని యొక్క సమాధానమును గూర్చి చదువుకొని యున్నాము. (7వ పాఠమును చదువుడి) మన హృదయములను ఆయన స్వాధీనములో ఉంచుకొనుటకు యేసు యొక్క సమాధానము సహాయము చేయును. ఆ విధముగా జరగాలంటే యేసు మన జీవితాలను తన స్వాధీనములో ఉంచుకొనవలెను.

**మన జీవితాలు యేసు యొక్క స్వాధీనములో ఉండాలంటే ఏ అనుమతి అవసరము? యేసునందు మన నూతన జీవములో సంగీతము యొక్క పాత్ర ఏమిటి? జవాబు కొరకు కొలొస్స 3:16, 17 చదువుడి.**

పౌలు ఈ విధముగా చెప్పెను. "సంగీతములతోను, కీర్తనలతోను, ఆత్మ సంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు బుద్ధి చెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు హృదయాలలో జీవించాలని కోరుచున్నాడు. దేవుని జ్ఞానమును గూర్చి నేర్చుకొనాలనుకున్నప్పుడు మనము బైబిలును చదవాలి. దేవుని గూర్చి నేర్చుకొనాలనుకున్నప్పుడు మనకు సహాయపడుటలో సంగీతము ఒక ముఖ్యపాత్రను పోషిస్తుంది (కొలొస్స 3:16).

అనగా ఎటువంటి సంగీతమైన ఒకటే అనే అర్ధము కాదు. సంగీతమును గూర్చి మాట్లాడుతూ పౌలు తాను ఉపయోగించిన భాషను జాగ్రత్తగా ఎంచుకున్నాడు. (ఎఫెసి 5:19 చదువుడి). కీర్తనలను పాటలను ఆధ్యాత్మిక పాటలను ఆలాపించాలి. (కొలొస్స 3:16) ఎఫెసి 5:19 చదువుడి. ఈ సంగీతానికి సంబంధించిన కీర్తనలను దేవుడు అంగీకరిస్తాడు.

ఒక కీర్తన అనగా ఒక పాట కావచ్చును లేక ఒక పద్యము కావచ్చును. పాతనిబంధన కాలములో కీర్తనల గ్రంథములోని కీర్తనలు నిజముగా సేకరించబడిన పాటలు మరియు కొన్ని పద్యములు అందులో భాగములుగా ఉన్నవి. కీర్తనలను నూతన నిబంధన కాలములో క్రైస్తవులు పాడిన పాటలైయున్నవి. ఒక సంఘ జీవితమును గురించి కాని లేక ఆత్మీయ జీవితమును గూర్చి ఆలాపించే స్తుతి ఆరాధన పాటలు అని అర్ధము. గీతములలోని మాటలు బైబిలు సత్యమును బోధించును. మరియు కీర్తనలు క్రైస్తవులుగా ఎట్లు జీవించాలో బోధించును. చాలా మధురమైన కీర్తనలను సుమారు కొన్ని వందల సంవత్సరాలకు పూర్వమే లిఖించబడినవి. ఈ కీర్తనలలో చాలా శక్తివంతమైన నిరీక్షణ వర్తమానములున్నవి. అవి మన హృదయములను దేవుని వైపు త్రిప్పును.

అవును నిజముగానే సంగీతము చాలా శక్తివంతమైనది. దావీదు “హార్పు” అనే సంగీత పరికరమును వాయించినపుడు రాజైన సౌలు యొక్క మనస్సు కుదుట పడినది (1సమూ 16:23). కొన్ని సంగీతము స్వస్థత కలిగించే విధముగా ఉన్నవని కొన్ని అధ్యయనములలో కనుగొనిరి. సంగీతములు మనలను సమాధానముగా మెలగునట్లు చేయును. మన మెదడు చాలా స్పష్టముగా ఆలోచించునట్లు సహాయము చేయును. సంగీతము మనము సేద దీర్చుకొనుటకు సహాయపడును. బాధను పోగొట్టుటకు సహాయపడును. సంగీతము ప్రజల మధ్య బాంధవ్యములు కలిగి యుండుటకు సహాయపడును. సంగీతము మంచిదైనా చెడ్డదైన మన తలంపులను భావాలను మార్చి వేయగలదు. మంచి సంగీతము మనలను దేవునికి సమీపముగా చేర్చును.

**“మరియు మాట చేతగాని క్రియచేత గాని, మీరేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరిట చేయుడి” (కొలొస్స 3:17). మీ జీవితములో ఏవిధంగా చేయగలరు? ఇపుడు చేయనిచో ఏవిధంగా మార్పు చెందుదురు? ప్రభువు నామములో చేయలేని యెడల మిమ్మల్ని ఆపేది ఏమిటి?**

## శుక్రవారం — మార్చి 13

## అదనపు అధ్యయనం

దేవుని ఆత్మ మన మనస్సును, హృదయమును తన స్వాధీనములో పెట్టుకున్నపుడు ఒక నూతన కీర్తనను పాడెదము. దేవుడు మనకు చేసిన వాగ్దానములను నెరవేర్చునని గ్రహిస్తాము. దేవుడు మనలను పాపములను క్షమించును. మన నుండి వాటిని తొలగించును. గత కాలములో పాపము చేసితిమని పశ్చాత్తాపము చెందుదుము. దేవుని ధర్మశాస్త్రమును మీరితిమని మనము ఒక విచారమును వ్యక్తపరచెదము. మనకు యేసునందు విశ్వాసముండును. మనలను పవిత్రులనుగా చేయుటకు యేసు మరణించెను. అయితే

దేవుడనుగ్రహించు వరము ప్రజలనుఆయనతో సమాధానపరచును” (రోమా 5:21) యేసును బట్టి దేవునితో మనకు సమాధానము కలిగియుందుము.

పరిశుద్ధ జీవితమును జీవించుటకు మనకు శక్తి అవసరము. మనము ఈ భూమిమీదున్న జీవితాన్ని గూర్చి విస్తారముగా ఆలోచిస్తూ ఉంటాము. పరలోకపు రాజ్యమును గూర్చి మనము ఎక్కువగా ఆలోచించుటలేదు.

క్రైస్తవులను దేవుడు ఏవిధముగా ఉండాలని కోరుకుంటున్నాడో ఆవిధమగా ఉండుటకు వారు చిత్తశుద్ధితో ప్రయత్నించాలి. అయితే వారు పొరపాట్లు చేసినపుడు వారు ఎక్కువగా చింతించకూడదు. మనలను పవిత్రులుగాను మరియు పరిశుద్ధులునుగా చేయుటకు దేవుడు వాగ్దానములు చేయుచున్నాడు. ఆయన తన ప్రేమను మరియు క్షమాపణను మనకు అనుగ్రహించుచున్నాడు. మనకు సహాయపడుటకు యేసును అనుగ్రహిస్తానని దేవుడు వాగ్దానము చేయుచున్నాడు. మనము పవిత్రులుముగా ఉండుటకు అవసరమైన బలమును యేసు మనకు అనుగ్రహించును. సమస్త జీవము యేసుతోనే ఆరంభించబడెను. యేసు మనకు సహాయము చేయును, పరలోకమునుండి ఆయన మనకు సహాయము పంపించును – ఎలెన్ జి వైట్, అపొ.కార్యములు, పుట 476–478.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. పౌలు ఈవిధముగా చెప్పెను “కాగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండా విశ్వాసము వలననే మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుచున్నారని యెంచుచున్నాము” (రోమా 3:28) ఈ వాగ్దానమును గూర్చి నీ అనుభవమేమి? ఆశ్చర్యకరమైన ఈ వాగ్దానము నీ జీవితమును ఏవిధముగా మార్చి వేయును? యేసునందు ఒక నూతన జీవితమును జీవించుట అనగా గ్రహించుటకు ఈ వాగ్దానము ఎట్లు సహాయపడును?

2. పరలోకమునకు చెందిన విషయాలు నీకు అధికముగా కావాలనుకొనుట యొక్క అర్థమేమి? ఈ లోకములో మంచి విషయాలు చేయుటకన్నా పరలోకపు విషయాలను అధికముగా కోరుకొనుట అంత ప్రాముఖ్యమా? మీ జవాబును వివరించుడి.

3. మంచికిగాని, లేక చెడుకు గాని, మీ జీవితము ఇతరుల జీవితాలను ఏవిధముగా మార్చివేసెనో ఆలోచించుడి. క్రైస్తవ సంఘముగా, మన జీవితము ఏవిధముగానున్నది? మంచి కొరకు సంఘము మన చుట్టూ ఉన్న సమాజమును ఏవిధముగా మార్చెను?

4. కొలొస్స 3:11 చదువుడి. క్రైస్తవ సంఘములో యేసుతో కలసి సంఘ సభ్యులు సమాధానము కొరకు ఏవిధముగా కలిసి పనిచేయాలని ఈ వాక్యము చెప్పుచున్నది?

❋✶❋